

# ప్రముఖాంధ్ర

ప్రపంచ తెలుగుల మానస పత్రిక

మార్చి 2013

సంపుటి : 19 219 సంచిక : 3




# చీమకైనా హాని తలపెట్టని తెలుగు జాతి

## - తమ్ము తామే తన్నుకుంటూ, పచ్చని భూమిని మరుభూమి కావిస్తున్నది!! -

'ఏ దేశమేగినా, ఎందు కాలిడినా, ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనినా పొగడరా, నీ తల్లి భూమి భారతినీ, నిలుపరా నీ జాతి నిండు గౌరవంబు' ఏ పూర్వ పుణ్యమో, ఏ యోగ బలమో జనియించినాడ నీ స్వర్గ ఖండమున! ఏ మంచి పూవులనే ప్రేమించినావో! నిన్ను మోసే యీ తల్లి కనకగర్భమున, **లేదురా ఇటువంటి భూదేవి యెందు! లేరురా మన వంటి పౌరులింకెందు!'** అంటూ పరవశించిన కవి రాయప్రోలు సుబ్బారావు తెలుగువాడే! **'కల్లోల గౌతమీ! వెల్లువల కృష్ణమ్మ! తుంగభద్రా తల్లి పొంగి పొరలిన చాలు! ధాన్యరాశులే పండు దేశాన! కూడు గుడ్డకు కొదవలేదన్నా!** అంటూ – **తల్లి ఒక్కతె నీకు తెలుగోడా!** అంటూనే **పెనుగాలి వీచింది. అణగారిపోయింది! నట్టి నడిసంద్రాన – నావ నిలుచుండాది. చుక్కాని బట్టరా తెలుగోడా! నావ దరిజేర్చరా మొనగాడా!** అనిన వేములపల్లి శ్రీకృష్ణ, ఏమనుకున్నాడో ఏమో **సాటిలేనీ జాతి – ఓటమెరుగని కోట! నివురుగప్పీ నేడు నిదురపోతుండాది! జై కొట్టి మేల్కొలుపు తెలుగోడా! గతమెంతో ఘనకీర్తి గలవోడా!** అనుచు అప్పుడే హెచ్చరించాడు. **'వీర రక్తపు ధార వారవోసిన సీమ! పలనాడు వెలనాడు అన్నియు నీవేరా!** అంటూ తట్టి లేపాడు.

ఇలాటి తలపూ, ప్రమాద సంకేతమూ అలనాటి భారత ఉపప్రధాని వల్లభాయ్ పటేల్ చెవులకొచ్చిందేమో. 499 మంది సంస్థానాలు భారతదేశంలో విలీనమైనా భారత నడిబొడ్డునున్న నైజాము నవాబు విలీనం కావడానికి ఇబ్బంది పెట్టాడు. తన స్వతంత్రతను సార్వభౌమ్యత్వాన్ని బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించిందనీ, భద్రతకు హామీ యిచ్చిందంటూ మొరాయించాడు. బ్రిటన్ ప్రధాని విన్స్టర్ చర్చిల్ నిజామును స్వతంత్ర దేశంగా ప్రకటించుకోమని భరోసా యిచ్చాడు. ఇలా హైదరాబాద్ నిజాములు స్వతంత్రంగా ఉంటే – భారత నడిబొడ్డుకు కాన్సర్ సోకినట్టవుతుందని, 1948 సం॥ములో ఓ అర్థరాత్రి సమయాన పటేల్ భారతసైనాన్ని పంపి, నైజాము జులుము నణచివేసాడు. అలా సైన్యం పంపే విషయం పటేల్, ఆయన కార్యదర్శి పి.వి. మీనన్‌లకు తక్క, నరనారాయణులకు కూడా తెలియదు. నిజాము భారతదేశ అంతర్భాగం గాకపోతే, అక్కడున్న పౌరులకు (ముఖ్యంగా 'తెలుగువారే ఎక్కువ') మనుగడ ప్రమాదకరంగా పరిణమించడమే గాకుండా, భారతదేశ సార్వభౌమ్యత్వానికి కూడా ప్రమాదకరమని పటేల్ సంభావించి సాహసం చేశారు. లేకుంటే భారత నడిగడ్డనే మరో పాకిస్థాన్ ఏర్పడి, ఉత్తర దక్షిణ భారతాలకు ప్రమాదంగా పరిణమించేది. 'దేశం' పలు చీలకలయ్యేది.

నిజానికి 1948 వేసవిలో దేశ భవిష్యత్ ఎంత అగమ్యగోచరంగా ఉన్నదో, ఇప్పుడు జీవించి ఉన్న ఆనాటి వారికి తెలుసు. భారతదేశ సార్వభౌమ్యత్వం ఎలా మనుగడ సాగిస్తుంది – అన్న సందేహంలో అన్యదేశాలుండేవి. ప్రతీ దేశమూ ఒకే భాష, ఒకే మతముతో ఏర్పడి కూడా స్థిరత్వాన్నీ, స్థిమితత్వాన్నీ ఏర్పరచుకోలేక పోయాయి. భారతదేశం మాత్రం పూర్వం నుంచీ తమతో జీర్ణించుకునిపోయిన సనాతన సర్వహితైష గుణం కారణంగా, దేశభాష హిందీలోనే మాట్లాడాలనీ, పౌరులందరూ హిందువులే కావాలనీ, తమని సంవత్సరాల తరబడి అణచివేసిన దేశాల్నీ, మతస్థులనీ ద్వేషించాలని ఎన్నడూ భావించలేదు. సమత్వం, సఖ్యత్వం, బహుళత్వానికి స్వేచ్ఛ, బహుళ పక్ష విధానాలను గౌరవిస్తూ, జాతీయ జీవన స్రవంతిలో భాగస్వాములను చేసుకున్నది. భిన్నత్వంలోనే ఏకత్వానికి ప్రాధాన్యమిచ్చింది. స్వాతంత్ర సిద్ధితో బాటు దేశవిభజన జరిగి, పాకిస్థాన్ నుంచీ వలసవచ్చిన 'శిక్కు, ముస్మిమ్, క్రైస్తవుల పట్ల గానీ, భారతదేశంలోనే ఉండిపోయిన ముస్లిములతోగానీ, శత్రుభావన చూపలేదు, పాక్‌లోని గిరిజనులు పాక్ సైన్యం అండదండలతో కాశ్మీర్‌లోని అర్ధభాగం ఆక్రమించుకుని, మరో అర్ధభాగమైన జమ్మూ కాశ్మీరులపై దాడులు చేస్తున్నప్పటికినీ, మిత్ర దేశాల ద్వారా శాంతి ప్రయత్నాలు చేస్తున్నదే గానీ, దాడి చేయలేదు. ఈ 65 సం॥ములగా సహనం పాటిస్తూనే ఉన్నది. ఒకప్పటి సైన్యాధ్యక్షుడయిన తెలుగువాడు జనరల్ కృష్ణారావు సమర్ధంగా ఎంతో నిభాయించు కుని వచ్చాడు.

భాషా రాష్ట్రాలకు మార్గదర్శనం చేసిన ఆంధ్రరాష్ట్రం, ఆంధ్ర–తెలంగాణం అంటూ అంతశ్శత్రుత్వంతో పచ్చని పైరుల పసిడి భువియైన రాష్ట్రాన్ని మరుభూమిగా మార్చడం పాడియనిపించుకోదు! విడిపోవచ్చు; వియ్యమంద వచ్చు, కానీ, విధ్వంసం పాలు కావిస్తూ, 'మరుభూమి' కావించడం సమంజసమా! వనరులను నాశనం చేసి, పునర్వైభవం చేకూర్చగలరా? సిరిసంపదలను సమ కూర్చుకోగలదా! ఆత్మపరిశోధన చేసుకోండి! అంత రాత్మను ప్రశ్నించుకోండి! మీవద్దనే సంజీవనీ మంత్రం ఉన్నది. బాగోగుల బాధ్యత తెలుగువారందరి భుజా లపై నున్నది.



బుధజన విధేయుడు

గోటేటి శ్రీరామారావు


Editor : **GOTETI SRI RAMA RAO**, Printed, Published & Owned by **G.V.RAO**, Associate Editor at **GOTETI GRAPHICS**, 16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 33.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
**www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com**
**YEARLY SUBSCRIPTION : RS. 216/- PROMOTERS SUBSCRIPTION : RS. 2116/-**

# కాళికామ తల్లి సర్వదేవా శక్తి స్వరూపిణీ కదలిరావమ్మా!



## ముఖపత్రం - మహిషాసురులూ! శుంభినీ శుంభులూ రెచ్చిపోతున్నారు!! -

దేశంలో, రాష్ట్రంలో, నేల నలుచెరుగులా దైత్యులు పెరిగిపోయారు. దైష్ట్యములు పెరిగిపోయాయి. ఆడది తిరిగే స్వేచ్ఛ లేదనుకునేవాళ్ళం, కానీ ఆడదే పుట్టిన ఆడశిశువును పుట్టిన మరుక్షణంలోనే మసి చేసేస్తూంది. ఈమధ్య ఒక తల్లి శిశువు పుట్టిన వెంటనే కిరసనాయలు పోసి తగలిపెట్టిన వార్త ఆశ్చర్యావేదనల్ను కల్గించింది. భర్త భార్య 3 కాన్పులలోనూ, ఆడపిల్లల్నే కన్నదని యింటినుంచి గెంటేసాడు. సామూహిక హత్యాచారాలూ, భూమిని చుట్టచుట్టి సముద్రంలో ముంచేసే హిరణ్యాక్షులూ పెరిగిపోయారు!

కాళికామ్మ తల్లీ! నీవు మహోగ్రరూపివై మహంకాళివై తరలి రావాలి. నీవెల్ల ప్రదేశాల్లోనూ ఉన్నావ్. మా చెన్నయ్‌లో కొన్ని శతాబ్దముల క్రితం వెలసి సౌమ్యరూపంలో ఉన్నావు.

మహాకాళీ! మహేశ్వరీ! మహోగ్రాసా! మహాశనా! అపర్ణచండికా! చండముండాసురా! నిఘాదినీ! మహారూపా! మహాపూజ్యా! మహాపాతకనాశినీ! మహామాయా! మహాశక్తీ ర్మహారతీ! శ్వేతవర్ణీ! గౌరవర్ణీ, కాటుకవర్ణీ! హే జగన్మాతా! తరలిరా – త్రిమూర్తుల కసాధ్యమైన అసురులనే సంహరించావ్! త్రైలోక పూజ్యిణివి – నీకసాధ్యమేముందమ్మా! ముష్కరుల మదమణగించు మట్టుపెట్టు! 'విజయ' నామ సంవత్సరంలో విజయం దైత్యుల పరంగా నీకు! ●

# చారిత్రిక 'నగరాన్ని' భాగ్యనగరంగానే కాపాడండి!

## మంత్రి వర్గం పడగొట్టాలనే వారిని, ప్రాంతీయవాదంతో వనరులను ధ్వంసం చేసేవారిని సమాధి కట్టండి!!

ఆనాటి సిరిసంపదల భాగ్యనగరం బంద్‌లతో, రాకాలతో, రాళ్ళు రువ్వుకోవడంతో అభాగ్య నగరమైంది. ఆ రోజుల్లో హైదరాబాద్ వెళ్ళామంటే తప్పక చార్మినార్ చూడాలనిపించేది. గోల్కొండ కోట చూడాలనిపించేది. కారణం అవి రెండే ఎత్తైన ప్రదేశాలు. సాలార్‌జంగ్ మ్యూజియం విస్తీర్ణత, అపురూప కళాఖండాల కళావిలసత్వం ఏ వీధిని చూచినా, ఏ రాచమార్గం చూచినా నిర్మలంగా, నిశ్శబ్ద దీక్షను చేబట్టినట్టుండేది. హిందూ ముస్లిముల మధ్య సఖ్యత ఉండేది.

ఏ దిశాదశల్లో జూచినా రంగు రంగుల పూలచెట్లు పుడమీ ఆకాశం – పచ్చచీరా, నీలిరంగు రవిక తొడుక్కున్నట్టుంటూ నగరాంతరాళము నందు కొండలు, కొండలను చీల్చుకుని నదులు ప్రవహిస్తూన్నట్టు బాటలో జంటనగరాలు రెండూ ఉండేవి. ఒకటికొకటి మనకేంవీ తక్కువమ్మా అంటున్నట్టుండే కొండలు ఇళ్ళుండేవి. ఈ నల్లని రాళ్ళల్లో ఏ కన్నులు దాగెనో అన్నట్టు కొండల గుండెలను చీల్చుకుని వాలుజడ వారాడినట్టు వీధులు! ఆ వీధులు తిరువీధులా అన్నట్టు చిన్న చిన్న గుడులు. ఎక్కువగా వినాయకుడు ఆంజనేయుడుండే గుడులే అధికం! పాత బస్తీలో అంతా ముస్లిము వాతావరణం, చిన్నా పెద్ద మసీదులు, వాటిమధ్య వసించే మధ్యతరగతి హిందువులు, ఆలయాలు. ఇదేదో ఆధ్యాత్మిక నగరం అనిపిస్తున్ననూ అరబ్బీ సంస్కృతి వాస్తు ప్రకారంగా నవాబులు నిర్మించిన అందమైన భవనాలు, భద్రతా దృష్టితోనే ఏమో ఆకాశ హర్మ్యాలనంటే ఎత్తులో కాకుండా, ఓ మూడు అంతస్తులకు మించకుండా ఉండేవి. నగరంలోని ఓ చిన్న కొండ శిఖరాన అనగా సైఫాబాద్, అశోక్‌నగర్‌ల మధ్య బిర్లా వారు నిర్మించిన వేంకటేశ్వరాలయం ఓ పెద్ద ఆకర్షణ. ఒక్కొక్క మెట్టే పైకి ఎక్కి వెడుతూంటే తిరుమల కొండదారిని నడిచి వెళ్ళిన అనుభూతి కలిగేది. ఆ ఆలయ ప్రాకార పిట్టగోడల మీద ఎక్కి కూర్చున్నప్పుడు హైదరాబాదు సికిందరాబాద్‌లను కలిపే హుస్సేన్‌సాగర్, టాంకు బండ కనిపించేది. వెంటనే ఒక్క ఉరుకున రిక్షాలో పయనించిన్నట్టు వెళ్ళిపోదామా అని హృదయం ఉరకలేసేది. ఆడవాళ్ళకు ఇవేంవీ అక్కరలేదు. చార్‌మీనార్ వెడదామనేవారు. అప్పుడంత ఎత్తుగా నాలుగు కొమ్ములు పైకి మొలిచినట్టు నాలుగు స్తంభాలు ఆకాశానికి నిలువుగా పాతినట్టుంటూ, ఆ నాలుగు కాళ్ళపై ఓ మందిరం అందంగా కనువిందు చేసే ఆ శిల్పకళే వేఱు. ఆడవారికి చార్‌మీనార్ ప్రాధాన్యం కాదు. అక్కడ వరుసగా, ముత్యాలు సరాలుగా ముద్దుగుమ్మల రాకకు నవ్వుతూన్న వ్యాపారులూ, అంగళ్లూ. ఆడవాళ్ళకక్కడ, ముత్యాల్ను రంగు రంగుల సరాలుగా కట్టియో, గురజాడ వారి ముత్యాల సరములుగా, హంపీ విజయనగర వీధుల్లో రాశులుగా పోసినట్టుగానో అమ్మేవారు. అక్కణ్ణుంచీ నాలుగు రోడ్లు తిరిగి వెడితే సుల్తాను బజార్. సుల్తాన్ బజార్‌లో ఆడవాళ్ళ గ్లామర్ని రెట్టింపు చేసే గాజులు, గాజుల మేచింగు చేసే, హైదరాబాద్ సిల్కు వస్త్రాలు దొరికేవి., ఇరానీ ఛాయ, బన్‌లూ, రొట్లూ మంచి మజాగా ఉండేవి. అక్కడే 'కోటీ' అనే ఓ సుందర సురుచితర చిన్మందహాసం సదా కనిపిస్తూనే ఉంటుంది. ఏ రోడ్డువైపు వెళ్ళినా, చెట్లు వేళ్ళ బలంతో, నిటారుగానూ, గుబురుగానూ ఉండేవి. ఎక్కడికక్కడ పండ్ల బండ్లు నిరంతరమూ పసిడి బంగారము రాశులుగా పోసినట్లు బంతిపూల చెండులూ, ప్రసిద్ధిగొన్న హైదరాబాద్ ద్రాక్షరాశులుగా పోసిన నేలనూ, తోపుడు బళ్ళనూ చూస్తూ నడుస్తూంటే, దూరమే తెలిసేది కాదు; మార్గాయాసమూ కనిపించేది కాదు. అలా అలా వెడుతూ వెడుతూంటే వధూవరులను కలిపే చీర కండువా కొంగులా హైదరాబాద్ – సికిందరాబాద్‌లను కలిపే టాంకు బండా, హుస్సేన్ సాగర్ కెరటపు కొంగులూ చూస్తూ వెడుతూంటే పారాహుషారే! సూర్యోదయ సంధ్యా సమయాల్లోయైతే ఆకాశం పసుపూ, సున్నపు రంగులూ, తదుపరి ఆ రెండూ మిశ్రితమైన పారాణి రంగూ, సాయం కాలం పగడపు రంగు నుంచీ, వెండి పూత పూసినట్లుండడంతో పడుచు జంటలు, పండు వృద్ధ జంటలు, పిడుగుల్లాంటి పిల్లలతో ఉరకలు వేసే జనం సందడే సందడి. ఆ సందడికి అక్కడక్కడున్న మొక్కలు మందకొడిని వీడి, ఝంఝా మారుత వీచికలను వింజామరలై వృద్ధులను, కృద్ధులను పరుగెత్తించేవి. ఇక రిక్షావాలాలు తూనిటీగల్లా దూసుకుని పోతుండేవారు, మోటారు వాహనాల రాకడ తక్కువగా ఉండేది కాబట్టి కాలుష్యం కోరలు విప్పేది కాదు. విమానాలు తక్కువగా తిరిగేవి కాబట్టి విహంగ విన్యాసాలు మిక్కుటంగా ఆహ్లాదా న్నొసంగేవి.

బీగమ్ బజార్, సుల్తాన్ బజార్, జగదీష్‌బజార్ ఎంబ్రాయిడరీ వస్తువులకూ, చార్మినార్ ప్రాంతం ముత్యాలకూ రాయల హంపీ నగర రత్నరాశులను గుర్తుకు తెచ్చేవి. గోల్కొండ కోట వంటి ఎన్నో పర్యాటక ప్రదేశాలు సందర్శకుల ప్రాయ పరువాన్ని ఉరకలెత్తించేది. అక్కడ మాట్లాడే తెలంగాణా యాస తెలుగు ఏదో సంగీతం వింటున్నట్టుగా ఉండేది. ఇప్పుడా సొంపే లేదనుకోండి. ఊర్దూ కానీ, హిందీ కానీ, తెలుంగు కానీ ఓ వింత భాషను వింటూంటాం. లేదా వీధి సంగమాల్లో బేనర్లు కట్టుకుని నిరసనల్ను చేసేవారిని చూస్తూంటాం, జేబుదొంగల వాతపడుతూంటాం. బంద్‌లూ, రాకల సమయాల్లో పోలీసు వాళ్ళపై విసిరిన రాళ్ళను చూస్తుంటాం. ఈ సహజ దృశ్య చిహ్నాలు సాలార్‌జంగ్ మ్యూజియమ్‌లో కూడా కనపడవు. మూసీనది ముసిముసి నవ్వులు ముందే కనపడవు. ●


Beautiful City - Beautiful Hotel





Foreverar your Serivice in the Heart of Visakhaparnam

HOTEL Daspalla

Suryabagh, Visakhapatnam - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225

విశ్వంజీ అనుబంధం



# విశ్వయోగి విశ్వంజీ తొలి దర్శనమనుగ్రహించిన క్షేత్రము షిర్డీ! సంధానుగ్రహ కర్త సద్గురు సాయినాథ గురువరేణ్యుడు!

విశ్వయోగి విశ్వంజీ తొలి దర్శనమందిన క్షేత్రము షిర్డీ! సంధానుగ్రహ కర్త సద్గురు సాయినాథ గురువరేణ్యుడు. అది పవిత్రమైన మరాఠీ గడ్డ, భవానీ అనుగ్రహపాత్రుడైన ధర్మమూర్తి శివాజీ మహరాజు ఏలినగడ్డ. సద్గురు సమర్థ రామదాసు పరిపూర్ణ అనుగ్రహాన్ని పొంది, హైందవ క్షాత్ర ధర్మాన్నీ, శౌర్యాన్నీ, భక్తినీ ప్రభ వింపచేసిన ఛత్రపతి గడ్డ. వెచ్చని గిరుల మధ్య పచ్చని సిరులను పల్లవించిన ఆ గడ్డపై అరువది సంవత్సరములు సర్వజన సంఘోద్ధారకునిగా, హిందువో, ముస్లిమో ప్రకటించని సమ మత సమత్వాన్ని చాటుతూ, రామునివలె పశు, వృక్ష పక్ష్యాదులను సహితమూ ప్రేమించి, సర్వుల జీవితాల్లో ప్రేమనూ, భక్తినీ పల్లవింపచేసిన సాయినాథ్ మహరాజ్ పాదళూళితో నాటినాటికీ పవిత్రతను సంతరించుకున్న తెల్లని రేణువుల నేల. ఆ భూమిలో తెల్లని కేశములూ, గుబురు గెడ్డమూ ప్రశాంతవదనంతో, పట్టుపీతాంబరిధారియైన బ్రహ్మతేజస్మూర్తిని దర్శించాను.

**సమదర్శియై యఖిల భూ**
**తములను దనయట్ల గాంగ దంలచుచు నెవ్వం**
**డమల న్యాయపరుండగు**
**నమరులతని వందనీయుడంద్రు!**

– మహాభారతంలోని శాంతిపర్వము నందన్నట్లు – విశ్వప్రేమికుడై, విశ్వ శాన్తిని కోరు, విశ్వ ప్రేమైక గురుమూర్తి విశ్వయోగి విశ్వంజీని దర్శించాను. రెండు దశాబ్దములు దాటి ఉండవచ్చు. మెండైన ప్రేమను వర్షింపచేస్తూ వసుధైక కుటుంబమును రంజింపచేసే వ్యక్తిగా ఆనాడే నా హృదయ కుహరమున ప్రతిష్ఠితులయ్యారు. దాసగణుగా, దాసానుదాసుణ్ణయిపోయాను. ఆర్యవైశ్యులు ఆ మహాగురు కరకమలముల ద్వారా నాకు ఆశ్శీఃసత్కారం చేయించారు.

**పరహితము సేయు నెవ్వఁడు**
**పరమ హితుండగును భూతపంచకమునకుం**
**బరహితమె పరమధర్మము**
**పరహితునకు నెదుర లేదు సర్వేందుముఖీ**

– అన్న పోతన గారి భాగవత పద్యం నాలో నరనరాలందు ప్రవహించ తొడగింది. దివ్యము, సుందరము, సుఖదము, శుభదమగు భావములు మృదులముగ, మధురముగ, మనోహరముగ, మకరందముగ, ఆ పుర, పర హితుడైన గురుని హృదయానికి సన్నిహితునైపోయాను. ఆదిశంకరుని హృదయాన్ని పద్మపాదుడు హత్తుకున్నట్లు నేను స్వామిజీ హృదయంలో ప్రతిష్ఠుడనయ్యాను. ఋతువులవలె సంవత్సరాలు దొరలిపోతున్నాయి. దొరతనపు ఈ దొరలింపులో మా పెద్దబ్బాయి వేంకటేశ్వరరావును తీసుకుని మండు వేసవిలో గుంటూరు కృష్ణ నగరులో ఉన్న విశ్వమందిరానికి వెళ్ళి, విశ్వంజీ గురువును కలుసుకోవడంతో, నా సతీమణి సత్యవతి, రెండవ కుమార్డు, నారాయణరావు, రెండవ కోడలు జయ, అమెరికాలో ఉన్న మూడవ కుమారుడు సాయిప్రసాద్, కోడలు సుప్రీత, పెద్దకోడలు లలిత, మనుమరాళ్ళు, మనవళ్ళు ఇరుగు పొరుగులందరమూ ఆయన అంకిత భక్తులమైపోయాము అంటే, మధ్యలో ఎన్ని అనుభూతులు, అనుభవాలు, అద్భుతాలు, అనుగ్రహాలు, మా కుటుంబ, భక్తి, స్వపరాయణుల మధ్య ప్రభవించి, పల్లవించాయో అసంఖ్యాకమగు ఆ సందర్భాలు చెప్పగలగడం అసాధ్యమనే చెప్పాలి. **ఆయన పుట్టినరోజు మార్చి 5 మాకొక పండుగయింది. వారుండెడి గుంటూరు మాకొక క్షేత్రమైంది.** మార్చి 7 నా పుట్టిన రోజనే విషయం మరచిపోతూ వచ్చాను. 'ప్రముఖాంధ్ర' మార్చి నెల సంచికలు విశ్వంజీ విభవాలూ, మహిమలూ, మాలాంటి ఎందరో ఆయన అంకిత భక్తులు సంఘటీకరించిన (సుస్తుతించిన) సంపుటాలైనవి.

## మార్చి 5న జరిగే విశ్వయోగి విశ్వంజీ జన్మదిన పండుగను విశ్వసమైక్యతా దినంగా జరుపుతున్నారు!!!

ఒకప్పుడు పచ్చిక కూడా పెరగని ఎడారి భూమిలా ఉంటూ, మధ్య మధ్య రాతి బండలతో ఉన్న భూమిని ఇప్పుడు పచ్చపచ్చని వృక్షాలతో, రాచబాటలు వంటి బాటలతో, బృందావనం తోటల మధ్య బృహద్భవంతులతో, రామణీయకమైన అతిథి గృహాలూ, యాగశాలలూ, శివపంచాయతనం, సారనాథ్‌లో ఉన్నంత ఎత్తుగా, ఉన్నతిగా ఉన్న బుద్ధ భగవానుడూ, సుచీంద్రంలో ఉన్నంత ఉన్నతంగా ప్రసన్నాంజనేయుడూ, సమావేశాలకై నిర్మింపబడిన సువిశాల సమావేశ మందిరములతో అలరింపబడిన విశ్వనగర్‌ను విశ్వకర్మ నిర్మించాడా అన్నట్లనిపిం చింది. ఓ దశాబ్ద క్రితం ఇరవై అయిదు ఎకరాల సుక్షేత్రంలో ఓ వినాయకుని ఆలయం, విశ్వంజీ ఉండడానికి రెండంతస్థుల విశ్వమందిరం, ఆ మందిరం వెనుక అశ్వద్ధవృక్షం చుట్టూ సాయిబాబా, దత్త సాంప్రదాయ పూర్వ అవతారములు వాటికి దక్షిణంగా, మహోన్నతంగా, మహిమాన్వితంగా, అన్ని మతాలకూ ఆలం



జనరల్ కృష్ణారావును సత్కరిస్తున్న విశ్వయోగి విశ్వంజీ



రెండు దశాబ్దముల క్రితం షిర్డీ మహాక్షేత్రంలో విశ్వంజీని తొలిగా దర్శించుకుని ఆశీస్సులు పొందాను. నాప్రక్క నా బాల్యమిత్రుడు రాధారమణీ గుప్త ఉన్నారు.

బనంగా ఉండే విశ్వ సమైక్యతా స్థూపం, ఒకటి రెండు పాకలూ, పందిళ్ళూ, రేకులతో వేయబడ్డ భోజనశాల, స్వామిజీ వచ్చినప్పుడే సందడి లేదా స్తబ్దంగా ఉన్న ఆ విశ్వనగరం, వినాయకుని సోదరుడైన సుబ్రహ్మణ్యస్వామి ఆలయం నిర్మించి, ఆయన పరివారమైన నెమళ్ళూ, పక్షులూ, జింకలూ వచ్చిన తరువాత హృ(ఉ)ద్యానవనంలా, సీతాకోకచిలుకలు నేల క్రింద పరచుకుని వాలినట్టు ఇంద్రధనస్సులా ఉన్నది. పది సంవత్సరాలలోనూ వంద ఎకరాలకు విశ్వనగర్ విస్తరించుకుని పోయిందంటే స్వామిజీ తపఃఫలం, తపనాకృషీలత్వములే కారణమని చెప్పాలి. విశ్వమంతటా విస్తరిల్లుకుని ఉన్న స్వామీజీ విశ్వకుటుంబీకులైన భక్తుల అండదండలనే చెప్పాలి. ఇదే నూటికీ నూరుపాళ్ళ సత్యమనుకోవడానికి వీలు లేదు. శ్రీనివాసునికి వెన్నుదన్నుగా ఉన్న వకుళాదేవిలా ఆకుల ఈశ్వరమ్మ అకుంఠిత, అమేయ, అహరహ అద్భుత శ్రమ వెనుక బలిమే కారణమని చెప్పాలి. భగవాన్ సత్యసాయి వెనుకనున్న మాతృశ్రీ ఈశ్వరమ్మ అంశయే ఈ ఈశ్వరమ్మలో ప్రవేశించిందా అనిపిస్తున్నది. జిల్లెలమూడి అమ్మకున్న అమ్మ మనసును స్వామీజీలో తట్టిలేపినదీ, ఈశ్వరమ్మే! 'విశ్వనగర్'ను అంత పవిత్రంగా, అతిధులు పారవశ్య మొందేట్టుగా, బాధ్యతలన్నిటినీ ఔదలదాల్చి, అమ్మ ఈశ్వరమ్మ అంత గొప్పగా తీర్చిదిద్దడానికి కారకురాలు, కారణజన్మురాలయింది. ఆమె పారిజాత వృక్షాలను, కుంకుమపూ, చందనవృక్షాలను విశ్వనగర్‌లో మొలకింపచేసిందేమో – అనిపిస్తోంది.


ఒక దశాబ్దంలో ఎంత మార్పు! ఎంతటి అభివృద్ధి! చంద్రగిరి రాజులు చెన్న పట్నం వరకూ తమ విస్తీర్ణతను పెంచుకున్న విధంగా విశ్వనగర్ పెరిగిపోయింది. 135 గదుల 'విమ్స్' సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవనం అందు చొరబడడంతో అది జంటనగరాల విశ్వభాగ్యనగరమైంది. ఎన్ని ఆలయాలు, ఎన్నో ఆశ్రయాలు, ఎన్నో కందకాలు, ఎన్నో నందన వన వృక్షాలుతో పవిత్రతతో బాటు, పరవశత్వాన్ని సంతరిస్తూన్నది. విశ్వయోగి జన్మదినోత్సవాలు జరిగిననన్నాళ్ళు విశ్వనగర్‌కు అభిముఖంగా చినకొండ్రుపాడు గ్రామాల వారికి రెండు పూటలా భోజనాలు, అడ్డూ అదుపూ ఎవరూ చెప్పరు. జిల్లెలమూడి అమ్మ ఇది అందరిల్లురా! ఆకలితో ఉండకండి అన్నట్టుగా అన్న సమారాధనం ఉంటుంది. అమెరికా వంటి అన్య దేశాల్నుంచీ వచ్చేవారికి వసతి ఉంటుంది. భోజన ఫలహారములుంటాయ్. వచ్చిన వారు దేనికినీ జేబులో చెయ్యి పెట్టుకోవాల్సిన అవసరం లేదు. ఆ ఉత్సవాలటుత్సాహపు రోజుల్లో ఆ విశ్వనగరం పూరీ జగన్నాథమే! అలహాబాద్‌లోని కుంభమేళాయే సాదుజనం, సాధుజనం, భోగ్యజనం, భోజన్య జనం, పూజ్య జనం, పుణ్య జనం, మనమున్న అందరూ కుటుంబాలతో తండోపతండాలుగా వస్తారు.


## అర్ధసంవత్సరం ఇక్కడా - అర్ధ సంవత్సరం అక్కడా!

జులై నుంచీ స్వామీజీ ఓ ఆరు మాసాలు అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో ఉంటారు. జనవరి నుంచీ జూన్ వరకూ భారతదేశంలోనే ఉంటారు. స్వామీజీ ఎక్కడున్నా, ఏ అర్ధరాత్రియైననూ దగ్గరలేరనెడి భీతి ఉండదు, అదృశ్యవాణిలో అందుబాటులో ఉంటారు. **'చెప్పు – నాకంతా తెలుసు. నా ఆశీస్సులు ఎప్పుడూ ఉన్నాయ్!'** అనే మాటలు వినిపిస్తూనే ఉంటాయ్. మనం చెప్పకుండానే 'ఏంవీ ఫరవాలేదు. నేనున్నాను' అంటారు అపరసాయిబాబాలా!

సాయిబాబా అంటే నాకు స్ఫురణకు వచ్చింది. ఓ పుష్కరానికి ముందు స్వామిజీ షిర్డీ వచ్చినప్పుడు ఆ ధూప కోటపై అందరి భక్తుల్లానే ధూపపొడీ, అగరువత్తులు వేసారు. గుప్పున పొగ వచ్చింది. ఎదుట్నించీ చూస్తున్న భక్తుడు ఫోటో తీసాడు. ఆ ఫోటో ప్రింటు వేసేసరికి వెనుక సాయిబాబా అభయహస్తంతో ఉన్నారు. ఇది లీలా, మహాత్మ్యమా? చిత్రకారుడు వేసిన పెయింటింగ్ కూడా కాదే. స్వయంగా చూచిన అనుభవం. ఏదో మహద్భుతం.

ఇక్కడో విషయం చెప్పుకోవాలి. దశాబ్దాలుగా, దశలవారిగా విశ్వనగర్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ఏ క్షేత్రంలో కాలిడితే మనస్సుకు ప్రశాంతత కలుగుతుందో అదే పుణ్యక్షేత్రం. ఆ క్షేత్రమే విశ్వనగర క్షేత్రం.


విశ్వశాన్తికి ఛత్రం పట్టిన విశ్వంజీకి ఛత్రమవసరం లేదేమో!



విశ్వంజీ అనుబంధం

**విశ్వజనులు ఒకే కుటుంబమనే భావన రావాలి**

## విశ్వశాంతి నెలకొనాలి: శీలవంతులుగా కుటుంబం నుంచే తయారుకావాలి

## విశ్వంజీ

ధర్మం ఎంతో పురాతనమైనది. భారతీయ సనాతన ధర్మం యోగులు, ఋషులు, శోధన, పరిశోధన, సాధన చేసి సనాతన ధర్మాన్ని లోకానికి అందించారు. మానవ ప్రగతి కోసం మనిషిని శక్తివంతం చేసి, అందరినీ విశ్వ మానవ ధర్మాన్ని విశ్వమానవ సమాజానికి చేరువ చెయ్యాలని. భూమిని స్వర్గధామంగా, సమస్త మానవ ధర్మాన్ని విశ్వ మానవ సమాజానికి అంద చేయాల్ని భూమిని స్వర్గధామంగా, సమస్త మానవ సమాజాన్ని ప్రశాంతి నిలయంగా మార్చడం కోసం పాటుపడ్డారు. మంచి దారిలోనే ఇప్పుడున్న ప్రజలు నడవాలి. మానవ కళ్యాణం కోసం ప్రతి ఒక్కరూ త్యాగం, నీతి, ధర్మం, దయ, సచ్ఛీలత అలవరచుకుని విశ్వశాంతిని నెలకొల్పాలి.

మానవసేవయే మాధవసేవ అన్నది విశ్వంజీ నానుడి. కేవలం ఆధ్యాత్మిక బోధనలు. విశ్వ సమైక్యత వర్ధిల్లడానికి అనుగుణంగా 'విశ్వయోగి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్' (విమ్స్) ఏర్పాటుచేశారు. తల్లి బిడ్డ సంక్షేమ ఆసుపత్రిగా నిమ్స్‌ను తీర్చిదిద్దాలన్నదే ఆయన లక్ష్యం. అనేకమంది ఈ ఆసుపత్రి ఏర్పాటుకు సహకరించేందుకు ముందుకు వచ్చారు. ఆకుల కోటేశ్వరరావు, ఆకుల కామేశ్వరి వారి కుమార్తె డాక్టర్ మాధురి తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ అభినందనీయం. మాధురి ఆలోచనల మేరకే విమ్స్ ఏర్పాటయింది. 'హ్యాపీ మదర్ – హెల్తీ ఛైల్డ్' అన్నది ప్రధాన అంశం. వ్యాధి రాకుండా ముందు జాగ్రత్త పడాలన్న (ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ క్యూర్) సామెతను అంతా గుర్తుంచుకోవాలి. 'రోగాలు లేని దేహంలో మెదడు బాగా పనిచేస్తుంది' (సౌండ్ మైండ్ ఇన్ సౌండ్ బాడీ) అంటారు. దీన్ని అంతా పాటించాలి. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నియమాలు పాటించకపోవడం వల్ల అనేక రోగాలు వస్తాయి. వాటిని నయం చేసుకోవాలి. ఒక వ్యక్తికి మంచి ఆరోగ్యాన్ని అందించడం వల్ల వేల యజ్ఞాల వల్ల కలిగే ఫలం లభిస్తుంది. ఈ కారణంగానే కార్పోరేట్ ఆసుపత్రిలో లభించే వైద్య సౌకర్యాలు పేదలకు అందించేందుకు విమ్స్ ఏర్పాటుచేశారు. దీన్ని నిర్వహించేందుకు రెండు సలహా మండళ్ళను, ఒకటి జాతీయ స్థాయిలో, మరొకటి అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాటుచేశాం. అమెరికాలో వివిధ విభాగాల్లో నైపుణ్యం కలిగిన డాక్టర్లు చాలామంది ఉన్నారు. వారంతా తరచూ వారి సేవలను అందించేందుకు సమ్మతి తెలిపారు, సహకరిస్తున్నారు.

'ఆరోగ్యవంతమైన శరీరంలో ఆరోగ్యవంతమైన మెదడు' అన్న సూక్తిని దృష్టిలో ఉంచుకుని విశ్వయోగి మెడికల్ సైన్సెస్ (విమ్స్) ఆసుపత్రి ఏర్పాటయింది. ఈ ఆసుపత్రి నిర్వహణకు 100 కోట్ల రూపాయలతో ఒక కార్పస్ ఫండ్‌ను ఏర్పాటుచేస్తూ, ఆసుపత్రి నిర్వహణ సజావుగా సాగాలని విశ్వంజీ భావిస్తూ చాలావరకు నిధి సేకరించడం జరిగింది.

ఇది సులభమేనని విశ్వయోగి గట్టి విశ్వాసంతో ఉన్నారు. కార్పస్ ఫండ్‌కు నిధులు సమకూర్చేందుకు అంతర్జాతీయంగా ఉన్న భక్తులు అనేకమంది ముందుకు వస్తున్నారు. కార్పస్ ఫండ్ ఏర్పాటయితే ఆసుపత్రి నిర్వహణ సులువవుతుందన్నది భగవాన్ లక్ష్యం. విమ్స్ నిర్వహణకు ఉన్నత ప్రమాణాలతో కూడిన ఏర్పాట్లు జరిగాయి. విమ్స్ ఫౌండర్ ఛైర్మన్‌గా శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ ఉంటారు. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా డాక్టర్ ఆకుల మాధురి పనిచేస్తారు. విమ్స్ సలహా మండలి రెండు విభాగాలుగా ఉంటుంది.

విమ్స్ అంతర్జాతీయ విభాగానికి ఛైర్మన్‌గా అంతర్జాతీయ ఖ్యాతినార్జించిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు, విమ్స్ జాతీయ విభాగం ఛైర్మన్‌గా కేర్ ఆసుపత్రుల ఛైర్మన్ డాక్టర్ బి.సోమరాజు ఉన్నారు.

## గ్రామాల్లో కూడా వైద్య సేవలు

కొన్ని గ్రామాలను ఎంపిక చేసి వైద్య సేవలు అందచేస్తున్నారు. ఆయా గ్రామాల్లో వైద్య సౌకర్యాలను అందించేందుకు 'విశ్వవికాసకేంద్రాల'ను ఏర్పాటు




చేసారు. ఆసుపత్రికి రాలేని పేద గ్రామీణ మహిళలు, వారి పిల్లలకు వారి వారి గ్రామాల్లోనే వైద్యం అందించేందుకు మొబైల్ హెల్త్ వ్యాన్‌ను ఏర్పాటుచేశారు.

పది సంవత్సరాల నుండి విశ్వనగర్‌లో రోగులకు నిరంత వైద్య సేవలు అందిస్తున్నారు. పేదలందరికీ మందులను ఉచితంగా అందచేస్తూన్నారు. కార్డియాలజీ, డెంటిస్ట్రీ, ఎండోకినాలజీ, ఆప్తమాలజీ (కళ్ల జబ్బులు), ఇఎన్‌టి, గైనకాలజీ–ఆబ్‌స్టెట్రిక్స్, గ్యాస్ట్రో ఎంటరాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్తోఫెడిక్స్, చిన్నపిల్లల వైద్యం, యూరాలజీ తదితర విభాగాల్లో నిష్ణాతులైన వైద్యులు పేద రోగులకు తమ సేవలను అందిస్తున్నారు. 50 వేల మందికికి పైగా చికిత్స అందించారు. హృద్రోగ సంబంధమైన వారికి చికిత్స చేస్తున్నారు. ప్రతి నెలా దాదాపు వేల రూపాయల విలువైన మందులను పేదలకు ఉచితంగా అందచేస్తున్నారు. హైదరాబాద్‌లోని కేర్ ఆసుపత్రికి ఇక్కడినుండి వెళ్లే పేద రోగులకు డాక్టర్ జి.సూర్యప్రకాశ్ చికిత్స చేస్తున్నారు.

దంత సంబంధమైన వ్యాధులకు చికిత్స చేస్తున్నారు. నోటి క్యాన్సర్‌కు గురైన వారికి కూడా చికిత్సలు అందిస్తున్నారు. కంటి పరీక్షలు జరుగుతున్నాయి. కంటి రోగులకు ఉచితంగా కంటి అద్దాలను అందించారు. శస్త్రచికిత్సలు చేశారు. వైద్య శిబిరంలో లివర్, ఉదరకోశ వ్యాధికి గురైన రోగులకు చికిత్స చేస్తూ, రోగికి వెయ్యి రూపాయల విలువైన మందులను ఉచితంగా అందిస్తున్నారు.

విజయవాడ–చెన్నై హైవేపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున అక్కడికక్కడే బాధితులకు వైద్యం అందించేందుకు ఒక అంబులెన్స్‌ను (విమ్స్ అంబులెన్స్) గుంటూరు పోలీసులకు స్వామిజీ అందచేశారు. భారతదేశానికి తరతరాలుగా సుపరిచితమైన ఆయుర్వేద వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నది ఆయన అభీష్టం కావడంతో అయిదెకరాల స్థలంలో ఔషధ మొక్కలను పెంచేందుకు కృషి జరుగుతూంది. మందులతో జబ్బులకు చికిత్స చేయడం కాకుండా, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా యోగా, ప్రాణాయామానికీ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆరోగ్యం కాపాడుకునేందుకు వీలుగా యోగా, ప్రాణాయామం అభ్యాసానికి విమ్స్ విశ్వయోగా సెంటర్‌ను ఏర్పాటుచేసారు.

## విశ్వమానవ సమైక్యతా సంసత్ (రిజిస్టర్డ్)

విశ్వంజీ ఆలోచనలకు అనుగుణంగా విశ్వ మానవ సమైక్యతా సంసత్ (రిజిస్టర్డ్) ఏర్పాటయింది. విశ్వనగర్‌లో చేపట్టిన కార్యక్రమాలతోపాటు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చేపట్టే కార్యక్రమాలకోసం ప్రత్యేక యంతాంగాన్ని ఏర్పాటుచేశారు. విశ్వయోగి విశ్వంజీ తన ఆశయాలను ఆచరణలోకి తీసుకు వచ్చేందుకు ఈ సంస్థను ఏర్పాటుచేశారు. ప్రతి సంవత్సరం మార్చి 5న అంత ర్జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. మానవ కళ్యాణం కోసం పాటు పడుతున్న ప్రముఖులను కొందరిని ఎంపిక చేసి ఈ సందర్భంగా సన్మానిస్తున్నారు.

గురుపూర్ణిమ (జూలై/ఆగస్టు)ను పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. మానవతను చాటేందుకు ఈరోజును ఒక అవకాశంగా తీసుకుంటున్నారు. విశ్వయోగి విశ్వంజీ మహారాజ్‌ను భక్తులు ఈ సందర్భంగా సేవిస్తారు.

మార్గశిర పౌర్ణమి రోజు దత్త జయంతి నిర్వహిస్తారు. దత్తాత్రేయుని ప్రతిరూపంగానే విశ్వయోగి విశ్వంజీని భావించి భక్తులు స్వామి సేవలు చేస్తున్నారు. విశ్వయోగి గ్రామీణ వికాస్ ప్రాజెక్టు ద్వారా నడింపాలెం (విశ్వనగర్ సమీప గ్రామం)లో 136 మంది పేదలకు ఇళ్ల నిర్మాణానికి ఒక్కో కుటుంబానికి పది వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించారు.

విశ్వ మానవ సమైక్యతా సంసత్ విశ్వమందిరం, కృష్ణానగర్, మూడవ లేన్, గుంటూరు – 522 006 నుండి పనిచేస్తోంది.

స్వామీజీ చేపట్టిన లోక కళ్యాణం పథకాలు, కార్యక్రమాల కోసం అవసరమైన నిధులను ఈ సంస్థ సేకరిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన నియమావళికి లోబడి ఈ సంస్థ పనిచేస్తోంది.

'డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.విశ్వగురు.కామ్' వెబ్‌సైట్ నుండి అవసరమైన పూర్తి వివరాలు తెలుసుకునేందుకు వీలు కల్పించారు. ఈ వెబ్‌లో విశ్వంజీ చేపట్టిన అన్ని పథకాలు, కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు వివరిస్తుంటారు.

ఎందరో మహర్షులు ఈ భూమ్యాకాశాల్లో ఉండే పంచభూత శక్తులను శోధించారు. బెంగాలీ శాస్త్రజ్ఞుడు జగదీశ చంద్రబోస్ వృక్షముల్లో ప్రాణశక్తి ఉందని, ఋజూ మార్గంగా ధృవీకరించారు. కణద్మహర్షి 'కణం' గూర్చి (ఆటమిక్, ఎలెక్ట్రానిక్ శక్తి) గూర్చి ఎప్పుడో చెప్పారు. ఇప్పుడేదో పాశ్చాత్యులు దైవకణం గూర్చి మాట్లాడుతున్నారు. కానీ మన మహర్షులు వేలాది సంవత్సరాలుగా జీవించినా జవసత్వాలను కోల్పేనేలేదు. యవ్వనులుగా ఉన్నారు. ఇప్పటికీ హిమాలయాల్లో కొందరు ఋషులు తపోనిష్ఠలో దృశ్యాదృశ్యంగా ఉన్నారు. కనుకనే భారతదేశం ఎన్ని పురిటి నొప్పులు పడుతున్నను నిభా యించుకుని వస్తూ, విశ్వగురు స్థానంలో ఉంది. 2020 వచ్చేసరికి భారతదేశమే అగ్రస్థానంలో ఉంటుంది. భరతగడ్డపై పుట్టిన పౌరునిలో వజ్రశక్తి ఉన్నది. అందుకే భగవాన్ సత్యసాయి బాబావారు 'మనిషిని మేలిమి బంగారంగా మలచాలి అని అంటూ భక్తుణ్ణి 'బంగారూ!' అని పిలిచేవారు. దత్తశక్తి విశ్వశక్తి సామాన్యమైనది కాదు. 'దత్త దత్త దత్త' అని పలుమారులు మీరే అనుకోండి. ఆ శక్తి మీలో ప్రవేశిస్తుంది. దత్తుడు, సాయి, సత్యసాయి వీరందరూ ప్రేమ స్వరూపులు. 'ప్రేమ'తోనే వారు విశ్వగురువులయ్యారు. నాలో నిబిడీకృతమైన దత్తశక్తిని మీకోసమే వినియోగిస్తాను. ఈ శరీరం మీదే! మీ కోసమే ఈ దేహం సేవ చేస్తున్నది. తల్లిలా, తండ్రిలా, అన్నలా చివరికి మీ యింటి పనివానిగా కూడా పనిచేస్తాను. మనిషికి 'శీలం' ప్రధానం. శీలమున్న మనిషి తోటి మనిషిని ప్రేమించగలడు. అందర్నీ ప్రేమించగలడు. సమస్త విశ్వాన్ని ప్రేమించగలడు. ప్రేమ ద్వారా శాన్తిని స్థాపించగలడు.

స్వామిజీ ఏ సందర్భములో చెప్పినా పంచమాతల ప్రస్తావనే ఎక్కువగా ఉంటుంది. ప్రపంచ శాన్తిని గూర్చే మాట్లాడతారు. వసుధైక కుటుంబ భావనమే అందరిలో మొలకలెత్తాలి అంటూ ఉద్బోధిస్తారు. ఆయన విశ్వగురువు. ●

---

*ద్రోణుడు విలువిద్యా బోధనకు అంగీకరించనందున ఏకలవ్యుడు ద్రోణాచార్యుని పటం పెట్టుకుని విలువిద్య నేర్చుకున్నాడట. ఒక్కొక్కప్పుడు దూర భారమనో, నా వయోవృద్ధత్వమనో రావద్దంటారు. నేను కించపడను. నా దగ్గరే, నా హాలులోనే ఒక ఫోటో ఉంటుంది. ఆ ప్రతి రూపానికో నమస్కారం పెట్టేస్తాను. అంతే రామబాణం కన్నా, రామనామం గొప్పదని చెప్పిన విషయం స్ఫురిస్తుంది. నా మనఃఫలకంపై విశ్వంజీ గురువును చెరుపుకోను.*


అమ్మ ఈశ్వరమ్మ

*సాయిబాబా చెప్పినట్లు – నిన్ను నేను చూడాలనుకున్నప్పుడు పిచ్చుక కాలికి దారం కట్టి లాక్కుంటానన్నారు అలా అనే సమాధానపడతాను. మించి పోతే – రామదాసు 'సీతమ్మ తల్లీ నన్ను బ్రోవమనీ చెప్పవే' అన్నట్లు ఈశ్వరమ్మకు ఓ ఫోను చేస్తాను. తల్లి మాటను జవదాటలేరుగా – అనే ధీమా!*

*ఒక్కటా, రెండా, ఓ పన్నెండు సంవత్సరాలుగా సేవించిన సేవ. క్షణికంలో వదులుకుంటానా – వదులుకోను.*

*కంచి పరమాచార్య, జిల్లెలమూడి అమ్మ బషీర్‌బాబా రామ్ సూరత్కుమార్, వేంకటేశ్వరానంద పుష్పగిరి శంకరాచార్య, వెదురుపాక గాడ్, శృంగేరి జగద్గురు పరంపర, శుకబ్రహ్మాశ్రమం గురువర్యులతో ముడివడిన ఆధ్యాత్మిక బంధం. సాగరంలో మునిగి మలకలు వేసే వేళ ఏడుకొండలవాడు ప్రత్యక్ష పరోక్షాలుగా ఆదుకుంటూ వేదుకుంటాడు, ఈ దేహం ఎనిమిది దశాబ్దాలుగా సాగుతూంది. రవీంద్ర కవీంద్రుడు మహాత్మాగాంధీతో అన్నట్టు – ఈ ఎనభై ఏళ్ళు చాలవా? అంటాను. అదృశ్యవాణి ఏదో నీవింకా చేయవలసిన పనులున్నాయిరా అంటుంది. విదేశాల్నుంచీ ముఖ్యంగా మలేషియా నుంచీ, కెనడా నుంచీ, నీవు వందేళ్ళు బ్రతకాలంటారు. 'అధ్యాత్మ రామాయణం' రచనే మీకు పునర్జన్మ యిచ్చిందంటారు శుకబ్రహ్మాశ్రమం విద్యానందగిరి స్వామి, 'శివానుగ్రహ పరిపూర్ణ ప్రాప్తిరస్తు' అంటూ కందుకూరి శివానందమూర్తి మహోదయులు. మా అమ్మ చేసిన పూజలు, నా సతీమణి జ్ఞాపకాలు నా మానసాన్ని పులకరింపచేస్తునే ఉంటాయ్. – 'గోటేటి'*



# శ్రీ భగవద్గీతా మకరందం!

శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు



**83**

## పదమూడవ అధ్యాయము - క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగము

**ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి**
**వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతి సంభవాన్ (13-20)**

ప్రకృతిని, పురుషుని ఉభయులను ఆదిలేనివారినిగ నెఱుంగుము. (మనోబుద్ధీంద్రియాదుల) వికారములను, (సత్త్వర జస్తమో) గుణములను ప్రకృతివలన గలిగినవిగా నెఱుంగుము)

**ఈ అధ్యాయము యొక్క పేరు:-**

"క్షేత్రక్షేత్రజ్ఞ విభాగ యోగము" - క్షేత్రమనగా శరీరము. క్షేత్రజ్ఞుడనగా ఆత్మ. జీవుడు వాస్తవముగ క్షేత్రజ్ఞుడే కాని క్షేత్రము కాదు. కాని అజ్ఞాన కారణమున తాను క్షేత్రమని తలంచి జీవుడు దుఃఖముల ననుభవించుచున్నాడు. క్షేత్రము పంచభూతాత్మకమైనది, నశ్వరమైనది, వికారవంతమైనది. క్షేత్రజ్ఞుడు (ఆ క్షేత్రము నెఱుగు ప్రత్యగాత్మ) చిన్మయరూపుడు, శాశ్వతుడు, వికారరహితుడు. ఆ రెండింటి యొక్క స్వభావములు వివరింపబడి, కలిసియున్నట్టి వానియొక్క విభజనమును (విభాగమును) గూర్చి తెలుపబడిన అధ్యాయమగుటచే దీనికి క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగయోగ మను పేరు గలిగెను.

**ఈ అధ్యాయమందలి ప్రధాన విషయములు:-**

(1) క్షేత్ర క్షేత్రజ్ఞుల యొక్క స్వరూప వివరణము (1 శ్లో॥ నుండి 7 శ్లో॥ వరకు)
(2) అమానిత్వాది జ్ఞానగుణములు (8 శ్లో॥ నుండి 12 శ్లో॥ వరకు)
(3) జ్ఞేయవస్తు ప్రతిపాదనము (13 శ్లో॥ నుండి - 18 శ్లో॥ వరకు)
(4) ప్రకృతి, పురుషుల వర్ణనము (19 శ్లో॥ నుండి 35 శ్లో॥ వరకు)

**పూర్వాధ్యాయముతో ఈ ఆధ్యాయమునకు గల సంబంధము:-**

క్రిందటి అధ్యాయమున శ్రీకృష్ణ పరమాత్మ సగుణ బ్రహ్మ యొక్క ఉపాసనను గూర్చియు, భక్తునియొక్క లక్షణముల గూర్చియు అర్జునునకు బోధించిరి. కానీ నిర్గుణ బ్రహ్మము యొక్క తత్త్వమును గుఱించిగాని, జ్ఞానసంబంధమైన విచారణను గూర్చి గాని అచట ఎక్కువ ప్రస్తావించలేదు. కావున సగుణ బ్రహ్మము యొక్క విషయము, వాస్తవ భక్తి యొక్క స్వరూపము అంతయు నెఱింగిన పిదప వెంటనే అర్జునునకు నిర్గుణ పరమాత్మ యొక్క తత్త్వమును, జ్ఞానసంబంధమైన విచారణను క్షుణ్ణముగ తెలిసికొన కుతూహలము గలిగి, వానిని గుఱించి ప్రశ్నింప అంతట వారు నిర్గుణ పరమాత్మ తత్త్వమును, అట్టి పరమాత్మను జీవుడు పొందగల్గుటకు ఉపాయములను విపులముగా సెలవిచ్చిరి. తత్త్వజ్ఞానమును గూర్చిన జిజ్ఞాసచే అర్జునుడడిగిన ప్రశ్నతో ఈ అధ్యాయము ప్రారంభమగుచున్నది.

1. **ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞ మేవ చ**
   **ఏతద్వేదితుమిచ్ఛామి జ్ఞానం జ్ఞేయం చ కేశవ.**

**వ్యాఖ్య:** సుగుణబ్రహ్మమును గుఱించి ఇంతవఱకు బాగుగ వినియున్న అర్జునునకు నిర్గుణ బ్రహ్మతత్త్వమును దెలిసికొన కుతూహలము జనింప దానిని గూర్చి భగవానుని ప్రశ్నించుచున్నాడు. గీతయందలి మొదటి ఆఱధ్యాయములు కర్మషట్కమనియు, రెండవ ఆఱధ్యాయములు భక్తిషట్కమనియు, మూడవ ఆఱధ్యాయములు అనగా 13వ అధ్యాయము మొదలుకొని 18వ అధ్యాయము వఱకు జ్ఞానషట్కమనియు చెప్పబడును. కాబట్టి యిపుడు జ్ఞానసంబంధమైన విచారణ గావింపబడుచున్నది. జ్ఞానమార్గావలంబులకీ యధ్యాయము (13వ అధ్యాయము) అతి ముఖ్యమైనది.

2. **ఇదం శరీరం కౌన్తేయ క్షేత్రమిత్యభిధీయతే**
   **ఏతద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి తద్విదః.**

**వ్యాఖ్య:** క్షేత్రమనగా పొలము, భూమి, సస్యమభివృద్ధినొందుటకు, ఫలించుటకు భూమి ఆధారభూతమై ఎంతయో సహాయవంతముగ నెట్లుండునో అట్లే జీవుని హృదయాంతరమందలి జ్ఞానబీజము అభివృద్ధినొంది కాలాంతరమున మోక్షఫలము నొసంగుటకై ఈ శరీరము ఆధారభూతముగనుండును. ఏలయనిన, అనేక సాధనానుష్ఠానములను ఈ శరీరముతోనే చేయవలసి వచ్చును. ఇది ధర్మబీజమునకు, జ్ఞానబీజమునకు క్షేత్రముపగిది వర్తించుచున్నది. కనుకనే దీనిని క్షేత్రమని చెప్పిరి.

ఈ జడమైన శరీరమును చైతన్యవంతమైన ఒక శక్తి తెలిసికొనుచున్నది (ఏతద్యోవేత్తి). ఆ ప్రజ్ఞారూపమగు వస్తువునే క్షేత్రజ్ఞుడందురు. క్షేత్రమగు శరీరమును తెలిసికొనువాడు క్షేత్రజ్ఞుడు. అతడే ప్రత్యగాత్మ. దేహేంద్రియాది సంఘాతమున కంతకును అతడు సాక్షి, నిర్వికారుడు, చిద్రూపుడు, అవినాశి, పంచకోశ విలక్షణుడు. జడమగుదానిని జగమగునది తెలిసికొనలేదు. ప్రజ్ఞయే దానిని తెలిసికొనగలది. ఆ ప్రజ్ఞయే క్షేత్రజ్ఞుడు. 'వేత్తి' (ఎఱుంగుచున్నాడు) అని చెప్పుటవలన క్షేత్రజ్ఞుడు ప్రజ్ఞావంతుడనియు, జడస్వరూపుడు కాడనియు స్పష్టమగుచున్నది.

పొలమును చూచువాడు పొలము కంటె వేఱుగనుండును. అట్లే శరీరమును (ఉపాధిని) చూచువాడు (క్షేత్రజ్ఞుడు) శరీరముకంటె వేఱుగనే యుండును. ఆ ప్రత్యగాత్మ దేహమునందున్నను, దేహసాక్షియై, జాగ్రత్స్వప్న సుషుప్తులందును మేల్కొని యుండి అంతయు వీక్షించుచున్నది.

3. **క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత**
   **క్షేత్రక్షేత్రజ్ఞ యోజ్ఞా..నం యత్తద్జ్ఞా..నం మతం మమ.**

**వ్యాఖ్య:** ఈ శ్లోకమున 'తత్త్వమసి' మహావాక్యోపదేశమును చేయుచున్నారు. ఇదివఱలో 2వ అధ్యాయమున 'న త్వేవాహం జాతు నాసం...' (2-12) అను శ్లోకమం దీప్రకారమే 'తత్త్వమసి' మహావాక్యోపదేశమును గావించియున్నారు. జీవుడు సాక్షాత్ శివుడేయను పరమ రహస్యమును భగవాను డిచట తెలియజేయుచున్నాడు. క్షేత్రమునందు అనగా దేహేంద్రియాది సంఘాతమునందును (ఉపాధి యందు, పంచకోశములందు) సాక్షి రూపమున వెలుగొందు ఏ ప్రత్యగాత్మ (జీవాత్మ) కలదో, అది పరమాత్మ కంటె వేఱు కాదనియు, రెండును ఒకటేయనియు నిచట స్పష్టము చేయబడినది. క్షేత్రమును (ఉపాధిని) తెలిసికొనువాడైన ప్రజ్ఞారూపుడగు చైతన్యము అనగా క్షేత్రజ్ఞుడు ఎవడు కలడో అతనిని 'మాం విద్ధి' - నన్నుగనే తెలిసికొనుమని భగవానుడు కరుణతో బోధించిరి. దీనినిబట్టి సాక్షాత్ పరమాత్మ దూరమున గాక, అతి సమీపము, వారి వారి హృదయక్షేత్రమున అధివసించుచున్నాడని తెలియుచున్నది. ఇక జీవులు దుఃఖపడనేల? సంసారపరితాపమును బొందనేల? వారివారి హృదయస్థానమలంకరించియున్న ఆ దేవ దేవుని - దృగ్దృశ్య వివేకముచే చక్కగ తెలిసికొనిన చాలును, ప్రత్యగాత్మ నెఱింగిన చాలును, పరమాత్మ నెఱింగినట్లే!

*(తరువాయి వచ్చే సంచికలో)*




నప్పుడు ప్రక్కన 'వేద'గారున్నారు. తరువాత ఆమె పేరు సంధ్యగా మారడం జరిగింది. ఆమె చాలా అందమైన మనిషి, సినీమాల్లో నటిస్తే బాగుంటుందని భావించాను. ఆమెకు భానుమతిగారే తొలి పాత్ర యిచ్చిన గుర్తు.

## జయలలితకు 65 ఏళ్ళంటున్నారు!

### 25 సంIIముల మేనిఛాయ - గుండె నిబ్బరమూ ఉన్నాయ్

ఆమె చిన్నప్పట్నుంచీ ఆత్మాభిమానం కల వ్యక్తి. ఏ వ్యక్తికి ఎంత గౌరవం యివ్వాలో, ఏ వ్యక్తిని ఎంత దూరంలో ఉంచాలో బాగా తెలుసు. కుయుక్తులెరుగని మనిషి. సెట్‌లోకి వచ్చిందంటే, తన పనేదే తాను చేయడం తక్క, ఎవరితోనూ యిచ్చకాలాడడంగానీ, ప్రసంగాల్లో తలదూర్చడం గానీ యిష్టం ఉండే మనిషి కాదు, పాల బుగ్గల పసిడిచాయ. చిత్రరంగంలో ప్రవేశించిన కొద్ది కాలంలోనే తెలుగు, తమిళ సినిమా రంగాల్లోని పెద్ద పెద్ద నటులందరి సరసన నాయికగా నటించి, సూక్ష్మకాలంలోనే పేరు ప్రఖ్యాతులందుకున్నది. ఎం.జి.ఆర్.తో, ఎక్కువ చిత్రాల్లో నటించిన కారణంగా, ఆమె రాజకీయరంగప్రవేశం చేసింది. ఎం.జి.ఆర్.

# జయలలిత అనే పేరులోన జయ ధ్వనితం ఉన్నది!!

## - భారతదేశ రాష్ట్రాల్లోని తమిళనాడు రాష్ట్ర పాలన విధానం నిరుపమానం -


## తమిళనాట ఏ ప్రభుత్వమున్ననూ భాషా సాంప్రదాయాలకే పెద్దపీట వేస్తుంది. కళా సాహిత్యకారులను పోషిస్తుంది!!

అనుంగుతల్లి శ్రీమతి సంధ్య అపురూప ప్రేమలో పెరిగిన జయలలిత క్రమశిక్షణలో పెరిగింది. తల్లి సంధ్య తొలి పేరు వేద. ఆమె సోదరి 'విద్య'తో అడయార్‌లో ఉంటూండేవారు. అప్పుడు త్యాగరాజ నగర్‌లో సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసే రామచంద్రరావు రామ ఏసు బాబాగా వ్యవహరింపబడుతూ, సినిమా తారల అందరి ఇళ్ళకు వెడుతూంటారు. ఆయన నాకు చిత్తూరు వి.నాగయ్య ఇంటివద్ద పరిచయమయ్యారు. నాగయ్య గారు రామ ఏసుబాబాను పరిచయం చేయడంతో నేను వారికి సన్నిహితుణ్ణియ్యాను. ఆదివారం వంటి సెలవు రోజులు వస్తే ఆయన నన్ను కూడా తీసుకుని వెళ్ళేవారు.


ఆమెను అందరూ 'అమ్మ' అంటున్నారంటే నాకు ఆనందంగా ఉంది.

అలా నేను వెడుతూ వెడుతూన్నప్పుడు, వేద సంధ్యగారల కుటుంబంతో సన్నిహితత్వం ఏర్పడింది. నేనంటే వారికీ, వారంటే నాకూ ఎనలేని గౌరవం. వారిని (సంధ్య) సినీమాల్లో నటించండి. మీకు అందం, చందమూ ఉందని అన్నారు. అదేవో తథాస్తు దేవతలున్న సందర్భమేమో ఆవిడ పెద్ద పెద్ద సంస్థల చిత్రాల్లో నటించారు. విద్య గారెక్కువ చిత్రాల్లో నటించలేదు.

చిన్నప్పట్నుంచీ జయకు ఆత్మాభిమానం అధికం. నటన, నాట్యములపై మక్కువ ఉన్ననూ విద్యల్లో, విజ్ఞతలో ప్రజ్ఞురాలు. విఠలాచార్య చిత్రాలలో ఆమె నటించినందున ఆమె స్వభావాలు నాకు తెలుసు. విఠలాచార్య చిత్రాలకు నేను పి.ఆర్.ఓ.గా ఉండేవాణ్ణి. అదేగాకుండా మైలాపూర్‌లోని మైలాపూర్ ఆర్ట్సు అకాడమీలో ఆమె భరత నాట్యరంగ ప్రవేశానికి, తెలుగు పత్రికా రచయితలందర్నీ పిలుచుకుని వెళ్ళినవాణ్ణి. వారి పెత్తల్లి విద్య నాగయ్యగారి నా యిల్లు చిత్రంలో వాంప్ పాత్ర ధరించారు. తరువాత భానుమతిగారి చిత్రంలో నటించినట్లు గుర్తు. చాలా సోషల్‌గా మాట్లాడేవారు. ఆమెతో మాట్లాడడానికి వెళ్ళి




మరణం తరువాత అనేక ఆటుపోటులకు గురియై నిభాయించుకుని ఆలిండియా అన్నా.డి.ఎం.కే. అధినేత్రియై, మూడు పర్యాయములు తమిళనాడుకు ముఖ్యమంత్రి పదవిని చేబట్టి మంచి అడ్మినిస్ట్రేటరు అనిపించుకున్నది. తమిళ సాహిత్యానికీ, కళలకూ సినిమా రంగానికి వెన్నుదన్నుగా నిలిచింది.

ఇటీవల తనతోటి నటీమణులందర్నీ ఇంటికి పిలిచి విందునిచ్చి సత్కరించింది. ఎం.ఎస్. విశ్వనాధన్ వంటి విద్వాంసులను, సంగీత కళాకారులనూ సత్కరించడం గొప్ప విశేషం. అది తమిళ రాజకీయ నాయకుల రక్తంలోనే ఊరి ఉన్న గౌరవం. ఆమె కుటుంబ సభ్యులతో ఉన్న పరిచయం ఆమెతో లేకపోవడం విచారకరం. అయినా ఒకసారి రాజ్‌భవన్ వేడుకల్లో అప్పటి గవర్నర్ పి.ఎస్.రామమోహనరావు, చీఫ్ జస్టిస్ సుభాషిణి రెడ్డి ఉండగా – అమ్మా! నేను మీ కుటుంబ శ్రేయోభిలాషిణి, మీ అమ్మగారూ, మీ పెద్దమ్మ విద్యగారూ నన్నెంతో గౌరవించేవారు. మీ అమ్మగారి 'వేద' పేరును సంధ్యగా మార్చడంలో నా ప్రమేయం కూడా ఉన్నది. మీ భరత నాట్య ఆరంగ్రేటమ్ సందర్భములో తెలుగు పత్రికల పి.ఆర్.ఓ.గా పనిచేసాను. మీ అమ్మగారిని తెలుగు పరిశ్రమకు పరిచయం చేయడంలో నా పాలు కొంత ఉన్నదని చెప్పాను. ఆమె నవ్వుతూ విని మర్యాదగా లేచి నుంచున్నది. ఆ మర్యాదే నాకు చాలు అనుకున్నాను. పెద్దగా నేనెప్పుడూ కలుసుకునే పనిరాలేదు.

అయితే ఎం.జి.ఆర్. మాత్రం నేను కలిసిన ప్రతీచోటా 'రావ్' అంటూ మర్యాదగా పలుకరించేవారు. నేను ఆయనపై వ్రాసిన ఒక వ్యాసాన్ని ఆయన 'తాయ్' పత్రికలో ప్రచురించుకున్నారు.

జయలలిత తెలుగు చక్కగానే మాట్లాడతారు. తెలుగువారిపై అభిమానం ఉంది. తెలుగు వారందరమూ ఆమెకే ఓట్లు వేసాం.

అయితే నేను గర్వించే విశేషమేమంటే తమిళంలోని ఆబాలగోపాలమూ ఆమెను 'అమ్మ'గా పిలవడమే! ఆ పిలుపు నా చెవులకూ ఇంపుగానే ఉంటున్నది. తెలుగువారి కోరికలు తీర్చగల ధీమా ఆమెకున్నది. గవర్నర్ రోశయ్య పెద్దరికానికి జయమ్మ గౌరవిస్తున్నది. తెలుగు అంటే ఆమెకూ ప్రేమే! అయితే ఆమెను కలిసి కదలించే సరయిన మార్గమే దొరకాలి. ఆమె మరో 65 ఏండ్లు ఆరోగ్యం జీవించాలి.

# చేతనావర్త కవిత్వమంటూ తెలుగు కవులు అంతరాత్మను తట్టి లేపుతూ మార్గదర్శనం చేసారు!

**చే**తనా కవిత్వాన్ని ఒక రకమైన అభ్యుదయ కవిత్వంగా చెప్పుకోవచ్చు. అభ్యుదయ కవిత్వం 'నాటు పుగాకు'లా కనీ–పించని ఘాటుగా ఉంటుంది. ప్రాచీన పోకడలకు సవతియనే కొందరంటారు. దీనికి సోదాహరణంగా చెప్పాల్సి వచ్చినప్పుడు 'నాందీ' పలికిన కవి కోవెల సంపత్కుమార ఆచార్య ఆనాడు అన్నారు. ఈ చేతనావర్త కవిత్వాన్ని నలుగురు కవులు తెలంగానంలోని వరంగల్‌ను కేంద్రంగా చేసుకుని 'చేతనావర్తం' అనే వచన సంకలనాన్ని తీసుకుని వచ్చారు. వారు కోవెల సంపత్కుమారాచార్య, నరసింహా రెడ్డి, పేర్వారం జగన్నాథం, కోవెల సుప్రసన్నాచార్యు లుగా చెప్పుకోనగును. కోవెల సంపత్కుమార ఆచార్యులు వారు గళం విప్పిన భావాన్ని కలం ముందు గ్రుచ్చి

**అందుకే కాలం వలె అనంతమై**
**సర్వదా ఏనాడూ సఫలం కాని,**
**వసుధైక కుటుంబ సంయోజనకు**
**సగర్వంగా పాటుపడుతున్నా!**
**సిద్ధాంత ప్రమేయాల కూడదీసి**
**అనుక్షణం ఆగకుండా అరుస్తున్నా!**

ఆయనలా ప్రబోధిస్తున్నా – అంటారు.

ఆ మాటల్లో అంతర్ముఖంగా ఎంతగా, హాయిగా ఆత్మచైతన్యం దాగి ఉందో విశదపరచడానికి ఒక్క పుట చాలదు. ఒక్క ఆరు పంక్తుల సంపుటిలోనే – 'వ్యక్తికీ, వ్యవస్థకూ మధ్య అవినాభావం, ఆధారాధేయ భావం, ఆత్మవేదనా భావం ఉన్నదో బుద్ధిగమ్యమగు కవిత్వం ఆత్మావలోకనం చేస్తూన్నది. మానవుడు తన మేధతో ఉపార్జించిన జ్ఞానబలంతో ఆత్మానురాగ వర్తనుడై తన ఉనికిని గుర్తించి, సాటి మానవునికి తోడ్పడవలెననీ, కలిసియుండవలెననీ తేలిక మాటలతో ఘాటుగా చెప్పారు.

రెండవ కవి నరసింహారెడ్డి గారు – సమాజంలోని లొసుగుల్ని, వాడి వేడి ఘాటు పదజాలంతో ఉద్వేగ పాలు ఎక్కువగా కనపడినా, వ్యంగ్యాన్ని కూరలో రుచికి ఉప్పు వేసినట్లుగ!

**ఇక్కడంతా కామం**
**నాయకులు నానా గడ్డి కరుస్తున్నారు**
**పశువులు మేత లేక చస్తున్నవి.**

– అంటూ ఆ ఘాటుగాట్లలో తిట్లను కూరి –

**'ఒరేయ్! కోరికల ఊరేగింపులకు బెదరి**
**గుండె చెదరి, ఉరేసుకుంటున్న బ్రూట్ –**
**నువ్వంటే రోత**॥ అంటూ ఆక్రోశించారు.

– ఉరేసుకుంటున్నవాణ్ణి అలా తిడితే ఏమనుకుంటాడన్న ధ్యాసే లేదు. ఆ ఊసును అతడు చేస్తున్నది సరియైనది కాదని సున్నితంగా చెప్పవచ్చు. ఆయన ఆవేశ ధోరణియని వారి పెదాల్నుంచీ వచ్చిన పదాలే చెబుతున్నాయ్.

మూడో కవి పేర్వారం జగన్నాథం గారి కలం నుండీ ఫౌంటన్‌లోని నీరులా చమత్కారం ఎగసిపడుతుందనడానికి ఉదాహరణయే ఈ ఛమక్ కవిత:

**"స్వామీ! ఈ మగడు నాకొద్దు–**
**వీడసలే తుమ్మమొద్దు!**
**వీడా సత్యవంతుడు కాడు.**
**నేను సావిత్రిగా నటించలేను!**

– అంటుంది ఏంవిటో ఓపలేనట్టు.

పేర్వారం వారి భావాలన్నీ మనిషిలో నిగూఢంగా ఉన్న మనోభావాలను, బావిలోనున్న నీరును చే(త)దతో



కోవెల సంపత్కుమారాచార్య

తోడి పొయ్యడమే! దాని వలెనే అతడు చైతన్యుడు కాగలడని ఆయన విశ్వాసం. మరోచోట:

**'మానవతను మట్టిలో పారేసి**
**మంచితనాన్ని మీరు భూమిలో పాతేసి**
**అభ్యుదయం తెస్తామనడం**
**ఆకసాన్ని కోస్తామనడం**
**ప్రజావంచనకు మెత్తని మార్గం'**

– ఇప్పుడు నాయక మణులు పాదయాత్రలో పాత చెంబును చింతపండుతో తోమి తళత్తళలాడే చెంబు కాన్తిలో మాటలతో వెండి గ్లాసులా వెలిగిపోతూ, పబ్బం గడుపుకుంటున్న లక్ష్యమిదే! ఆయన వేదం నుంచీ ఆధునిక వాదం వరకూ బాగా నెరింగిన వుత్పన్నుడు, విమర్శకుడు, సంప్రదాయ మెఱింగినవాడు. బాగా పండిన పాండిత్యం ఆయన్ను నోరూరిస్తూ, నోరూరింప చేస్తుందనడమేంవీ అత్యుక్తి కాదు.



పేర్వారం జగన్నాథం

నాలుగవ కవి కోవెల ప్రసన్న కుమార కవిత్వంలో మానవతా వికాసం కోసం, శాంతి కోసం, విశ్వ మానవ ప్రేమ కోసం, నిరంతరాణ్వేషణం కనిపిస్తుంది. ఆయన తన కలాన్నెప్పుడూ పదును పెడుతూనే ఉంటారు:

**"త్యాగంలో సౌందర్యం చూపించు**
**మాకొక చరిత్ర నిర్మించు**
**అంతరాత్మకూ ఆలోచనకూ మధ్య**
**ఆవరణ కుడ్యాన్ని ఛేదించు**
**మమ్ము మాకు చూపించు**
**మాకొక చరిత్ర నిర్మించు – తల్లీ!**

ఈ నేల ప్రతీచోటా చైతన్య స్పందనం కల్పించు.

– ఇలా ఆయన యొక్క రసరమ్య కవిత ఆరాధ్య భావంతో శాంతి దేవతను ప్రార్థిస్తూ కవిత్వం నడక సాగిస్తుంది. ఆయన గతానికీ వర్తమానానికీ వారధి కట్టడానికి ప్రయత్నించారు. ఈ చేతనావర్త సాహిత్యంలో పాతను త్రోసి రాజనలేదు. వర్తమాన లొసుగుల్ని హితైషిగా చెప్పడం, ఉన్నత విలువలకు ఉత్తమ కవిత్వం ప్రేరణ యిస్తుందనే నమ్మకంతో ఇరువైపులా పుష్ప వృక్షాలుండే నందనవన బాటలో తెలుగు సాహిత్యం అందరి మస్తకములలోనూ పారిజాత పరిమళాలను వెదజల్లుతూ కుళ్ళును కుళ్ళు కాలువలకు తోలి వేస్తూ, ప్రశాంతత సాంతమూ సాంద్రతతో కూడిన సుమనస్కుల సమాజాన్ని సృజిస్తూ, శాంతిని విరబూయించాలని ప్రయత్నించిన ఈ నలుగురు చేతనావర్త కవులకు అంజలులు ఘటిస్తున్నాం. ●



*We Provide your comfortable Stay and Tasty Food Hospitality*

Bhimas Deluxe Hotel

(PROPRIETORS BHIMAS HOTELS LIMITED)

34-38, G.Car Street (Near Railway Station),
TIRUPATI - 517 501 (A.P.)
Phone : 0877-2225521, 6669199, Fax : 2225471
Website : www.bhimasdeluxehotels.com
E-mail : bhimasdeluxe@rediffmail.com

# ఝుం ఝుం రిక్షావాలా జిందాబాద్! జాత్మని ఆసుపత్రి కట్టాడండీ! మనమూ ఇలాటి పనులను చేయలేమాండీ?







***మనం చేయవలసినది సమ్మెలూ, హర్తాళ్‌లూ, ఆఫీసులూ, ఆసుపత్రులూ మూయించడం కాదు; పౌరులకు ప్రాణాంతక ఇబ్బందులు కల్గించడం కాదు. చేతనైతే ఈ సైకిల్ రిక్షావానిలా ఏదైనా మంచి పని చేయాలి. భాగ్యనగరమనే పేరును సార్థకం చేయాలి. కార్పొరేట్ ఆసుపత్రులూ, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉసురులు పోగొట్టుకునేవారిని కాపాడాలి. కాపాడడం చేతకాకపోతే నగరానికీ, పౌరులకూ, వనరులకూ, వాహనాలకూ, వసతులకూ చేటు తీసుకుని రాకూడదు. లక్షలాది జంట నగరాల పౌరులలో ఓ పదిమందికైనా మంచి అభిప్రాయం కలుగదా? కలుగుతుందనే విశ్వాసంతోనే ఈ ఝుంఝుం రిక్షావాలా కథనం.***

నెలకు ఇరవై వేలు వేతనం అందుకునే ఒక సామాన్యునకు ‘ఈ సిటీలో బతుకు భారమైపోయింది. పిల్లల్ని మంచి స్కూల్లో కూడా చదివించలేకపోతున్నాను’ అంటే అవుననుకుంటాం. ఒక నిరుపేద, రిక్షాపుల్లర్‌గా వచ్చిన ఆదాయంతో తను బతికాడు. తన కుటుంబాన్ని సాకాడు. తన ఊరికి సేవ చేసి తన దేశానికే పేరు తెచ్చాడు.

ముప్ఫై ఏళ్ల క్రితం బంగ్లాదేశ్‌లోని మైమెన్ సింగ్ జిల్లాలో ఒక మారుమూల గ్రామంలోని పెద్దాయనకు జబ్బు చేసింది. ఊపిరాడలేదు. దగ్గర్లో కనీసం మందు బిళ్ల కూడా అందుబాటులో లేదు. కొడుకు జోయనల్ అబెదిన్ ఆయన్ని ఎడ్లబండిపై 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లేప్పటికి పెద్దాయనకు నూకలు చెల్లాయి. తన తండ్రిని చంపింది జబ్బు కాదు... డబ్బు పేదరికం. అందుకే ఓ నిర్ణయం తీసుకున్నాడు అబెదిన్. 60 కిలోమీటర్ల దూరంలోని ఢాకా బయలుదేరాడు. పొట్ట కోస్తే అక్షరమ్ముక్క రాదు. మరి సిటీలో ఎలా బతుకుతాడు. చివరకు ఓ యోచన కలిగింది. రిక్షా అద్దెకు తీసుకుని నడపడం ప్రారంభించాడు. భార్యకు ఓ క్లినిక్‌లో పని దొరికింది. కొంత డబ్బు చేతికందగానే సొంత రిక్షా కొనుక్కున్నాడు. ఆరోజే బ్యాంక్ అకౌంట్ తెరిచాడు. దాదాపు పదిహేనేళ్లు పాటు అందులో పొదుపు చేస్తూనే ఉన్నాడు. ఆ విషయం భార్యకు కూడా తెలీదు. ఆమె చేత కూడా ఓ అక్కౌంట్ తెరిపించాడు, పొదుపు చేయించాడు. ఇద్దరు పిల్లలతో సర్దుకుని బతుకుతూ, ఏనాడూ ఆ పొదుపు నుంచి ఒక్క పైసా తీయలేదు. ఇంటికి చాలా తక్కువ డబ్బు తెస్తుంటే భార్య గొడవపడేది. కొంతకాలం తర్వాత ఆమెకు అసలు విషయం చెప్పాడు. ‘మన ఊళ్లో ఆస్పత్రి లేక మా నాన్న చనిపోయాడు. అలా చాలామంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. వాళ్లందరి కోసం ఏదైనా చేద్దామని డబ్బులు దాస్తున్నాను. నిన్ను క్లినిక్‌లో చేర్పించింది కూడా దాని గురించే! నీకు కొంత అవగాహన వస్తుందనే’ అని భార్యకు నచ్చచెప్పాడు. ఆమె సంతోషంగా స్వాగతించింది. పదిహేనేళ్ల తర్వాత వారికి నాలుగు లక్షలు పోగవగానే ఆ డబ్బుతో సొంతూరికి పయనమయ్యారు. అందరూ నగరానికి వస్తుంటే, నువ్వు ఊరికెళ్తానంటావా అని అందరూ వారించారు. సొంతూళ్లో క్లినిక్ ఏర్పాటుచేస్తానంటే ఎగతాళి చేశారు. కానీ, అతడేంవీ పట్టించుకో లేదు. కొంత సొమ్ముతో స్థలం కొని ఐదు రూములతో షెడ్డు వేశాడు. అందులో రెండు గదులు తాము ఉండేందుకు, మరో మూడు గదులు క్లినిక్ కోసం. దానికి అవసరమైన ఫర్నీచరు తెచ్చాడు. కానీ వైద్యం చేయడానికి ఏ డాక్టరూ ముందుకు రాలేదు. చివరకు ఒక పారామెడిక్ అతడి క్లినిక్‌లో పనిచేయడానికి ఒప్పుకున్నాడు. మొదట్లో రోజుకు పాతికమంది వచ్చేవారు. జ్వరం, నొప్పులు, దగ్గు, మలేరియా, డయేరియా వంటి చిన్న చిన్న వ్యాధులన్నింటికీ అక్కడ వైద్యం, మందులు ఉచితంగా యిచ్చేవారు. వ్యాధి తీవ్రత ఎక్కువగా వుంటే ప్రాథమిక చికిత్స చేసి పట్టణానికి పంపేవారు. అలా మెల్లమెల్లగా రోగుల రద్దీ పెరిగింది. తాను ఆస్పత్రి పెడతాను అంటే నవ్వినవారే నవ్విన నాపచేనే పండిందన్నట్టు తనతో కలిసి మాట్లాడేందుకు ఆసక్తిచూపారు. ఆనోటా ఈనోటా జిల్లాలోని వారికి తెలిసింది. దీంతో పలువురు ఆర్థిక సాయం చేశారు. ఓ పెద్ద డాక్టరు రోజుకు రూ. 500 వందలు తీసుకుంటూ వారానికోసారి అక్కడకు వచ్చి సేవ లందించడానికి ఒప్పుకున్నారు. కొన్ని కంపెనీలు మందులు ఉచితంగా ఇచ్చాయి. పత్రికల ద్వారా అతడి సేవలు నలుగురికి తెలిసి విరాళాలు పంపారు. దీంతో వైద్యశాల పక్కనే పేదలకు ఒక ప్రాథమిక పాఠశాల ఏర్పాటుచేశారు. ఆ రిక్షాపుల్లర్ ఓ రోల్‌మోడల్ అయ్యారు. ప్రభుత్వం కూడా కొన్ని ఆర్థిక సాయాలు అందచేసింది. బంగ్లా ప్రభుత్వం ‘గోల్డెన్ హార్ట్’ అవార్డుతో అతడిని సత్కరించింది. ఇప్పుడా క్లినిక్‌కు రోజుకు రెండు వందల మంది వస్తున్నారు. 150 మొంది పిల్లలు అబెదిన్ పాఠశాలలో చదువుతున్నారు. కొన్ని మంచి హృదయాలు ఇప్పటికీ ఆ క్లినిక్‌కు సాయమందిస్తూనే ఉన్నారు. ఇప్పుడే అదే క్లినిక్‌కు మరిన్ని సదుపాయాలు కల్పించి, కొత్త భవనం కట్టి ప్రభుత్వ వైద్యశాల ఏర్పాటుచేయమని అడుగుతున్నాడు. ప్రభుత్వం కూడా సుముఖంగా స్పందించింది. మనసుంటే మార్గం దొరుకుతుంది. సంకల్పం తోడైతే అది నెరవేరుతుంది. మన ఆంధ్రదేశంలోని వారు ప్రాంతాల కోసం కొట్లాడకుండా ఈ రిక్షావాణ్ణి ఆదర్శంగా చేసుకొంటూ మంచికార్యాలు చేయడానికి ప్రయత్నించండి.

SRI RAJARAJESWARI JEWELLERY

The Oldest Jewellery Shop in Pondy Bazaar

81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.
Phones : 28152387, 28154653

*The Purest Treasurer Mortal Times Afford is Spotless Reputation*

# కడుపు మంటతో మంటలు రే(పు)గుతున్న భాగ్యనగరం!






భూమి వేడి హెచ్చుతున్న కారణంగా, కృష్ణా, గోదావరి మున్నగు నదుల్లో నీరు ఇంకి పోతుందంటున్నారు. నీటి యెద్దడి వచ్చి త్రాగునీరూ, సాగునీరూ కరువవుతుందంటున్నారు. మాకో అనుమానం కలుగుతున్నది. మనమున్నది పూర్వపు దండకారణ్యం కదా! పూర్వమున్న పదునాలుగువేల మంది రాక్షసులూ తిరిగి పుట్టి యజ్ఞయాగాది హోమాలూ, ధర్మకార్యాలూ జరుగకుండా భూమిని చుట్ట చుట్టి చుట్టూ ఉన్న సముద్రజలాల్లోకి విసిరేస్తారేమోనన్న సన్నని అనుమానం కలుగుతూంది. ప్రభుత్వాలేమైనా రక్షించకలుగుతాయా – అంటే వారికి కాషాయ ధర్మం అంటే కిట్టదు. రాముడన్నా, రామసేతువన్నా, రామజన్మభూమిలోని ఆలయ నిర్మాణమన్నా, పూజా పునస్కారములన్నా గిట్టదాయె! హిందూ దేవాలయాల ద్వారా ఆదాయం వస్తుంది కాబట్టి, కొంత ఆదరణ, ఆధ్యాత్మికతల్ని అంగీకరిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖామంత్రిగారీ మధ్య పత్రికల్లో చూచిన వార్తల్ని బట్టి, సాయిబాబా ఆలయాలపై, కన్యకా పరమేశ్వరీ దేవస్థానములపై అజమాయిషీ వహిస్తామనడం, అధికారంలోకి తెచ్చుకుంటామనడం అభావ్యం? అయితే ముస్లిమ్ ఆరాధనా స్థలాలూ, 'క్రిస్టియన్ చర్చులపై కూడా అధికారం చెలాయించగలరా? ఆయా మతాల ప్రార్థనా స్థలాలను తమ అధికారంలోకి తెచ్చుకోలేనప్పుడు, ఏవిధంగా హిందూ ఆరాధనా స్థలాలపైననే అధికారం చెలాయిస్తామంటారు? సమంజసమా? హిందువులైన నాయకులుగానీ, మహ్మదీయ, క్రైస్తవ సోదరులు కానీ – ఇది అన్యాయమని (సోదర వాత్సల్యం ఉంటే) ఖండించలేరా?

ఇప్పటికే కోట్లానుకోట్ల రాబడి వస్తున్న దేవస్థానముల రాబడిని, గుటకాయి స్వాహా చేస్తున్న ప్రభుత్వం, మంత్రిగారూ ఏం చెబుతారు?

భాగ్యనగర్‌లో చార్‌మీనార్ ప్రక్కన భాగ్యలక్ష్మి ఆలయ ముందని తప్పుపట్టిన ప్రభుత్వం, అనేక పురాతనాలయాలపై మసీదులు కట్టినందులకూ, మతాల సమీపంలోగల తమ తమ మసీదుల్నుంచీ మైకులు పెట్టి, తమ మత గ్రంథాలను చదువుతూన్న వారిని ఒక్క మాటేమైనా అనగల్గుతున్నారా? హిందూ మత గురువులూ దీన్నేమైనా ఖండించకలిగారా? హిందువులమనే ఒక వర్గం, రామసేతును పడగొట్టాలంటారు! రామజన్మస్థానమైన అయోధ్యలో శ్రీరామాలయం పునర్నిర్మించ రాదంటారు! హిందువులెవరైనా వారి కట్టడాలకు అడ్డు చెప్పారా, దండయాత్రలు చేసారా? పరదేశాలు వెళ్ళినప్పుడే వివేకానందులు హిందూ మతం, సనాతన ధర్మం గొప్పదంటూ వాళ్ళ కళ్ళుతెరిపిస్తే, మన గురువులూ, పీఠాధిపతులూ వెళ్ళి వాళ్ళ కొమ్ము కాస్తుండడం సబబా? సర్వజన శ్రేయస్సు కోరే హిందూ మతానికి సమాధి కట్టే ప్రయత్నం చేయకండి. ఇది భారత ద్రోహం అని గ్రహించండి! భాగ్యనగరమా! నీ పాదుషాలే రాముణ్ణి గ్రహించి గౌరవించారని చెప్పమ్మా!


**ఫిబ్రవరి 21 సాయంత్రం దిల్‌షుక్ ప్రాంత కూడలిలో సైకిల్ బాంబులు పెట్టి వందలాది స్త్రీ పురుషుల మరణానికి, మరో రెండు వందల మంది క్షతగాత్రులను చేసిన నరరూప రాక్షసులను బట్టి, నడిరోడ్డుపై ఉరి తీయగల శక్తి పాలకులకు ఉంటే ఈ అకృత్యాల ఆట నిలిచిపోతుంది. ఓటు బ్యాంకు రాజకీయ వ్యసనపరులైన నాయకులకీ శక్తి ఉందా?** ●

మహోన్నత నేత **పివి**

# ఘన నివాళులు అర్పించిన తెలుగు నేతలు!

**పి.వి. చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలన్న దత్తాత్రేయ**

**పి.వి. వర్ధంతినే జరుపనివారు 'భారత్ రత్న' యిస్తారా?**



దివంగత భారత ప్రధాని పీవీ నర్సింహారావు 91వ జయంతి ఘనంగా జరిగింది. నెక్లెస్ రోడ్డు లోని పీవీ ఘాట్‌లో జరిగిన జయంతి ఉత్సవంలో ఆయన కుటుంబ సభ్యులతో పాటు పలు వురు ప్రముఖులు హాజరయ్యారు. తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్య, ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ, శాసనమండలి ఛైర్మన్ చక్రపాణి, మాజీ మంత్రి మండలి బుద్ధప్రసాద్, కేంద్ర మాజీ మంత్రి  బండారు దత్తాత్రేయ, కుటుంబ సభ్యులు పీవీ రాజేశ్వరరావు పీవీ రంగారావు తదితరులు నివాళులు అర్పించినవారు మాట్లాడుతూ పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలు దేశానికి బహుదా ప్రయోజన కరమైనాయనీ, ఆయనకు భారతరత్న ఇవ్వడంతో పాటు పాఠ్యాంశాల్లో పీవీ జీవితచరిత్రని చేర్చాలని దత్తాత్రేయ అన్నారు. పీవీ ఘాట్ వద్ద సర్వమత ప్రార్థనలు, ఉచిత వైద్య శిబిరం, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.

**వేడుకకు రాలేకపోయిన ప్రధాని**

ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్లో... మాజీ మంత్రి పీవీ 92వ జయంతి కార్యక్రమం జరిగింది. దీనికి ప్రధాని మన్మోహన్ సింగ్ హాజరు కావాల్సి ఉండగా చివరి నిమిషంలో రాలేదు. ఆంధ్రప్రదేశ్ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రధాని కోసం వేచిచూచి... చివరకు రాకపోవడంతో పీవీకి నివాళులు అర్పించి హైదరాబాద్ వెళ్ళిపోయారు. కేంద్ర మంత్రి పళ్లంరాజు, ఎంపీలు జేడీ శీలం, సుబ్బిరామిరెడ్డి, వీహెచ్, కేంద్ర ఎన్నికల సంఘం మాజీ ప్రధాన కమిషనర్ జీవీజీ కృష్ణమూర్తి, పీవీ కుమారుడు ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు. ●

# స్వాతంత్ర్యం తెచ్చిన కాంగ్రెసుకు అధికార హస్తగతం కాకూడదన్నారు గాంధీజీ!



అఖిల భారత వర్షీయ వర్ణాశ్రమ స్వరాజ్య సంఘంగా పాలనం చేస్తూ, అఖిల భారత ధార్మిక భారతీయ సామ్రాజ్యం పేరున పాలన సాగించాలని స్వాతంత్ర్యోద్యమంలో త్యాగాలు చేసిన పెద్దలు భావించారు. తదనుకూలంగానే బ్రిటీష్‌వారు దేశం నుంచి విడిచి వెళ్ళిపోయేటపుడు భారతజాతీయ కాంగ్రెస్‌కు స్వస్థి పలకమన్నారు మహాత్మాగాంధీ.

కాంగ్రెసు పార్టీగా పాలనకొస్తే అనేక రాజకీయ పార్టీలు ప్రత్యర్థులుగా వస్తారు, పార్టీల మధ్య బేధాభిప్రాయాలు వస్తాయి. వర్ణాశ్రమ ధర్మం కులాశ్రధర్మమై, ఒక్కొక్కరు ప్రాంతాలుగా రాజకీయశాఖలుగా, మతాలుగా దేశం విడిపోయే ప్రమాదం ఉన్నదని దేశపెద్దలందరూ భావించారు. ఇది దేశ స్వతంత్ర్యానికి ముందు చరిత్ర. సమైక్యతా సంస్కృతి చట్టుబడుతుంది. ఆయన అనుకున్నట్టుగానే నెహ్రూనేతగా భారత అధికార పీఠం కోసం అధిష్టాడనే వార్తతో, జిన్నా ముస్లిములతో విడివడిపోతామని పాకిస్థాన్‌గా వేరుపడ్డాడు. ●

*If you want Comfortable Stay - Stay at*

badam group

**BADAM BALAKRISHNA HOTEL**

6-1-1081, Lakdi-ka-pool, Hyderabad - 500 004.
Grams : HOTELKRISH
Phone : 23231652, 23231653, 23231654, 66784151, 66784153
Fax : 040 66663114

# దోమ కాటేసిందమ్మా! చీమ కుట్టడం లేదు!



చీమా చీమా ఎందుకు కుట్టావే?

**నేను కుట్టలేదే చిట్టి తల్లీ!**

**మరి– నీవు కుట్టలేదా?**

లేదు తల్లీ! శివుని ఆజ్ఞ లేనిదే చీమ కుట్టకూడదు కదా! వాళ్ళను కుట్టకుండా వాళ్ళను సరిగ్గా క్రమసరళిలో మీలా నడిచేట్టు చూడమ్మా! అని శివుడు చెప్పాడు. శివుని మాటంటే ఆజ్ఞయే కదా!  ఎందుకని?

మనిషి క్రమంలో నడవడం లేదట. కండ చీమలదండులా అడ్డందిడ్డము లుగా నడుస్తున్నారట. తేనెటీగలమందలా విజృభించి, మీ కోసం యాత్రలూ, పదపదా పాదయాత్రలదండుతో, పాదచారులకూ, పెళ్ళిళ్ళూ, పేరంటాలకూ, ఆసుపత్రులకూ, చావులకూ వెళ్ళనీకుండా అడ్డుపడుతున్నాడట. దీనివలన రోజువారీ ప్రజా జీవనానికి ప్రతిబంధకంగా ఉందట. డ్రైనేజు నీళ్ళు ఎక్కడివక్కడ నిలిచిపోయాయట.

నిలిచిపోతే ఏమయిందట?

మురికి కుంటల సంగతి నీవెరుగుదువుకదా?

ఎరుగుదును; ఏఁప్రమాదం వచ్చింది?

దోమలకేప్రమాదము లేదు. వాటికి మోదమే! వచ్చిన ప్రమాదమల్లా ప్రజలకే! 40 రోజులకు పైగా తెలంగాణా బంద్ జరిగిన తరువాత హైదరాబాద్ జంటనగరాల్లో పెరిగిన చెత్తంతా అలాగే కొన్ని చోట్ల ఉండిపోయిందిట. మురుగుకాలువల్లోనేగాకుండా, అక్కడక్కడ గుంటల్లో మురికి నీరు నిలవడమే గాకుండా, ఈ మధ్య కురిసిన కుంభవృష్టి వర్షాల కారణంగా, మురుగు కాలువలూ, మురుగు గుంటలూ నదులకు పుష్కరాలు వచ్చినట్టు పొంగిపొరలుతున్నాయట. యాత్రీకులు తండోప తండాలుగా వచ్చినట్లు, సాదు, ధూర్త వర్గాల దోమలు తేనెటీగల్లా, టెర్రరిస్టుల్లా విరుచుకుపడతూ సామాన్యుల రక్తాలను త్రాగడమే గాకుండా డెంగూవంటి జ్వరాలను రప్పించి మరీ మురిసిపోతున్నాయట. ఇవి పాదయాత్రలూ, రోడ్డు దిగ్బంధనాలకన్నా తీవ్రంగా వున్నాయని జనం చెప్పుకుంటున్నారు. ఆసుపత్రులకు వెళ్ళి, డాక్టర్లు సరిగ్గా చూడకో, రాకో– పడిగాపులగాచి, అక్కడ దిక్కులేని చావు చచ్చేకన్న, ఇంటి దగ్గర చావడమే మేలన్న నిర్ణయానికి కొందరు వచ్చినట్లు ఓ వార్త.

త్యాగధనులైన పూర్వపురాజకీయనాయకుల్లా సృష్టి ఆరంభంలో దోమలు మంచివిగా ఉండేవని ఎవరినీ బాధించకుండా 'రుఁయ్' అని చక్కని సంగీతం వినిపిస్తూ, మనముందు ఆనందతాండవం చేసేవట. తరువాత రక్తం పీల్చే నల్లులూ వచ్చిన తరువాత దోమలబుద్ధి మారిపోయింది. నరుని రక్తం రోగ యుక్తం కావడానికి నడుముకట్టాయట. టెర్రరిస్టులూ నీతిరహిత నాయకుల్ని చూచి నీటిలోని జలగలులా రక్తం పీల్చడం ప్రారంభించాయ్. 'ఈగ' తెలుగు సినిమా స్వైరవిహారం చూసి 'దోమ' కూడా నన్ను పెట్టి సినిమా తీయకూడదా అని హెచ్చరిక చేస్తూ అడిగింది. దోమలవంటి మనసు కల దొమ్మిదారులు ఆంధ్రదేశ సిరిసంపదలు కొల్లగొట్టారు. ●